# ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి





అన్నపురెడ్డిపల్లి: కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, చంద్రుగొండ: ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీస్ బలగాలు, దమ్మపేట: పోలీస్ కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

చంద్రుగొండ, అక్టోబర్ 29: త్వరలో జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్ పిలుపునిచ్చారు. ఆదివారం చంద్రుగొండలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత పోలింగ్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎన్నికల్లో క్షణిక ఆవేశాలకు పోయి పోలీస్ కేసుల్లో ఇరుక్కోవద్దన్నారు. గ్రామాల్లో రాజకీయపార్టీలు, నాయకులు సమావేశాలు, ప్రచారం కోసం అనుమతులు తీసుకోవాలన్నారు. చట్టానికి అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు సమానమన్నారు. ఎన్నికల కమిషన్ ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారి వెంకటేశ్, జూలూరుపాడి సీఐ ఎం శ్రీనివాస్, ఎస్సై మాచినేని రవి, అశ్వారావుపేట డివిజన్ పోలీస్ అధికారులు, సీఆర్‌పీఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఎన్నికల నిర్వహణకు బందోబస్తు**

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 29: అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని అశ్వారావుపేట నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారి, పాల్వంచ డీఎస్పీ వెంకటేశ్ అన్నారు. ఆదివారం అన్నపురెడ్డిపల్లిలో కేంద్ర బలగాలతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టామని, ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్సీ రహమాన్, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**దమ్మపేటలో పోలీసు కవాతు**

దమ్మపేట, అక్టోబర్ 29: ఎన్నికల నేపథ్యంలో పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ ఆధ్వర్యంలో సీఐ కరుణాకర్ పర్యవేక్షణలో దమ్మపేటలో పోలీసు కవాతు నిర్వహించారు. దమ్మపేట పోలీస్‌స్టేషన్ నుంచి నెమలిపేట వరకు కేంద్ర బలగాలు, పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించి ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి ఎస్సైలు, ఏఎస్సైలు, పోలీసు సిబ్బంది, కానిస్టేబుళ్లు, గ్రేహౌండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

**ములకలపల్లిలో..**

ములకలపల్లి, అక్టోబర్ 29: మండలంలో పాల్వంచ డీఎస్పీ వెంకటేశ్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం పోలీసు కవాతు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం మండలంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు ఎన్నికలు అయ్యేంతవరకు సమావేశాలు, సభలు, ర్యాలీలు చేయవద్దని సూచించారు. సమావేశాలు, సభలు, ర్యాలీల కోసం పోలీసుల అనుమతి తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కవాతులో అశ్వారావుపేట సీఐ కరుణాకర్, ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట ఎస్సైలు సాయికిశోర్‌రెడ్డి, రవికుమార్, శ్రీకాంత్, కేంద్ర పోలీసు బలగాలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




చంద్రుగొండ: మాట్లాడుతున్న కొత్తగూడెం డీఎస్పీ రహమాన్, ములకలపల్లి: కవాతు చేస్తున్న పోలీసులు

## హైదరాబాద్ వెళ్లిన బీఆర్ఎస్ యువజన, విద్యార్థి నాయకులు



తెలంగాణ భవన్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద యువజన, విద్యార్థి విభాగం నాయకులు

ములకలపల్లి, అక్టోబర్ 29: ఐటీ, పురపాలకశాఖామంత్రి కేటీఆర్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించే యువజన, విద్యార్థి విభాగం నాయకుల సమావేశానికి ములకలపల్లి నుంచి యువజన, విద్యార్థి విభాగం నాయకులు వెళ్లారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో యువజన విభాగం మండల అధ్యక్షుడు తాటి ప్రవీణ్, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు గంట్రు కృష్ణ, యూత్ నాయకులు పుష్పాల సాయి, బొంతు నందు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు మోటూరి మోహన్, అశ్వారావుపేట మండల అధ్యక్షుడు సోమాని రాజేశ్, సోషల్ మీడియా అధ్యక్షుడు తగరం రవి, దమ్మపేట, చంద్రుగొండ యువజన మండలాల అధ్యక్షులు మండవ సత్య, ప్రవీణ్ ప్రకాశ్ ఉన్నారు.

## రాసన్నగూడెంలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు సత్యనారాయణరాజు

ములకలపల్లి, అక్టోబర్ 29: మండలంలోని గిరిజన గ్రామం రాసన్నగూడెంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు ఆదివానం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వైద్య సదుపాయాలు అందుబాటులో లేని గిరిజన గ్రామాల్లో క్లబ్ అధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు, డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. వైద్యులు సత్యనారాయణరాజు 78 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం డయాబెటిక్, బీపీ పరీక్షలు చేశారు. శిబిరంలో క్లబ్ సభ్యులు చిట్లూరి రంజిత్, కుంజ జగన్, పంచాయతీ సర్పంచ్ గణపతి, శరత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల తనిఖీ



చెక్‌పోస్టులో రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ ముజాహిద్

దమ్మపేట, అక్టోబర్ 29: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఏర్పాటు చేసిన పలు అంతరాష్ట్ర చెక్‌పోస్టులను తహసీల్దార్ ఎండీ ముజాహిద్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టుల్లో రికార్డులను పరిశీలించి అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద వచ్చిపోయే వాహనాలను పరిశీలించాలన్నారు. మద్యం, నగదు తరలిస్తే వాటిని స్వాధీనం చేసుకోవాలని, ఇందుకోసం పోలీసులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీదేవికి మున్నూరు కాపు నేతల నివాళి

మణుగూరు టౌన్, అక్టోబర్ 29: అన్నపురెడ్డి శివప్రసాద్ (రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి) భార్య లక్ష్మీదేవి ప్రథమ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. మున్నూరు కాపు సంఘ నాయకులు లక్ష్మీదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమోహన్, గాండ్ల సురేశ్, వలసాల వెంకటరామారావు, గోపిశెట్టి శివయ్య, మల్లెమొగ్గల రంగారావు, బేతంచర్ల వెంకటేశ్వర్లు, వనం సత్యనారాయణ, మేడ నాగేశ్వరరావు, పులిశెట్టి బాబు, బత్తుల శ్రీను, దాచేపల్లి శ్రీనివాస్, కూరాకుల శ్రీనివాస్, వనమా రామారాదవు, రంజిత్, కాట్రగడ్డ సురేందర్ పటేల్, సతీశ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి అధికారులకు శిక్షణ తరగతులు



వ్యవసాయ కళాశాలలో స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

అశ్వారావుపేట, అక్టోబర్ 29: త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలపై అధికారులకు రెండు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ పర్సా రాంబాబు తెలిపారు. ఆదివారం స్థానిక వ్యవసాయ కళాశాలలో స్ట్రాంగ్ రూంను పరిశీలించి, అధికారులకు నిర్వహించే శిక్షణ తరగతుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు సమాచారం ఇచ్చామని, వారికి ఎటువంటి మినహాయింపులు లేవన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే పీవోలు, ఏపీవోలు తప్పక శిక్షణా తరగతులకు హాజరు కావాలన్నారు. శిక్షణకు గైర్హాజరయ్యే అధికారులపై ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## ఫొటోగ్రాఫర్ల నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం




ఆర్థిక సాయం అందజేస్తున్న రాష్ట్ర ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ బాధ్యులు, మండల ఫొటోగ్రాఫర్ల సంఘ సభ్యులు

దమ్మపేట, అక్టోబర్ 29: మండల ఫొటోగ్రాఫర్ల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం మండలంలోని పట్వారిగూడెం రైతువేదికలో ఆదివారం నిర్వహించారు. నూతన మండల అధ్యక్షుడిగా నల్లపు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కుంపటి సత్యం, కోశాధికారి గండికోట వేణు, మండల గౌరవ అధ్యక్షుడు కందిమళ్ల శోభన్‌రావులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సంఘ బాధ్యులు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి ప్రభుత్వం నుంచి సహాయ, సహకారాలు అందించేలా కార్యవర్గం కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల నర్సింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు మారుతి ప్రకాశ్, జిల్లా అధ్యక్షుడు కీసర సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీ రామకృష్ణ, జిల్లా కోశాధికారి బీ అనిల్, దాసరోజు రామారావు, ఫొటో, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని చిల్లగుంపు గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ చనిబోయిన పెంటయ్యకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాళ్లు, చేతులు విరిగి మంచానికే పరిమితమయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫొటోగ్రాఫర్ల సంఘం బాధ్యులు పెంటయ్య కుటుంబపోషణ నిమిత్తం రూ. 10వేల చెక్కును ఆదివారం ఆయన నివాసానికెళ్లి అందజేశారు.

## బీసీలు ఎటువైపు ఉండాలో ఆలోచించుకోవాలి

సారపాక, అక్టోబర్ 29: రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు రాజకీయ పార్టీలు సీట్ల విషయంలో చేస్తున్న, జరుగుతున్న అన్యాయంపై ప్రస్తావిస్తూ నియోజకవర్గ బీసీలు ఎటువైపు ఉండాలో తేల్చుకోవాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు అన్నారు. ఆదివారం సారపాక బీసీ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీసీలంతా పనిచేసే నాయకులకే ఓటు వేసేలా చూడాలని, కొన్ని పార్టీలు సీట్ల విషయంలో బీసీలకు అన్యాయం చేస్తుందన్నారు. ఏదేమైనా బీసీలంతా ఏకమై పనిచేసే నాయకుడి వైపు నిలవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, నియోజవర్గ ఇన్‌చార్జి నిదానపల్లి బాలకృష్ణ, మండల అధ్యక్షుడు దాసరి సాంబ, మండల మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ అనిత, మండల ప్రధాన కార్యదర్శి మేకల నర్సింహారావు, నాయకులు గోవిందు వెంకటేశ్వరరావు, కేశగాని శ్రీనివాస్, అశ్వాపురం నాయకులు అండెం గంగరాజు పాల్గొన్నారు.

## డెంగీతో యువకుడి మృతి



ప్రేమ్‌కుమార్(ఫైల్)

ఆళ్లపల్లి, అక్టోబర్ 29: డెంగ్యూ జ్వరంతో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మైలారం గ్రామానికి చెందిన జోగ ప్రేమ్‌కుమార్ (19) డెంగ్యూ జ్వరం రావడంతో కొత్తగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.